



రజని ఆఫీసులోకి అడుగు పెడుతూనే తీవితో, దర్పంతో వోరగా నలుమూలలకూ చూచింది. ఆమె కళ్ళకు కనిపించిన వాటిలో — కంటికానిన వల్లా మూలగా ఉన్న గదిలోకి పోవటానికున్న స్ప్రింగ్ డోరూ—ఇవతలి హాలులో ముగ్గురు నలుగురు పేసరి జీతానికి తెలివితేటలు అమ్ముకుంటున్న వాళ్ళూ, వాళ్ళ తాలూకు కుర్చీలూ, మేజా బల్లలూను. ఇదేదో ఒక చిన్న ఆఫీసు అనుకొన్నది రజని. ఆమె నాలుగడుగులు వేసిందో లేదో— అప్పుడే స్ప్రింగ్‌డోరు తోసుకు బయటికి వచ్చిన ఆఫీసుబాయ్—"ఎవరు కావాలండీ?" అన్నాడు.

"మేనేజరుగారిని చూడాలి" అన్నది—కొంచెం పొగరుగా. "కార్డు గాని—యిస్తారా? లేక పనేమిటో—" రజని అతనివంక చిరాగ్గా చూసింది. ఆఫీసులోని నౌకరాయుళ్ళ చూపులన్నీ తనమీదే ఉన్నాయని ఆమె ఊహించుకోలేదు. అలాంటి ఎన్ని వందల చూపుల్ని ఆమె ఇదివరకు చూడలేదు గనుక. అయితే ఇప్పుడా మీమాంసలో పడి కాలం వృథా చేసుకోవటం ఆమె కిష్టం లేదు. మధ్యలో ఈ శనిగాడు దపురించుపోతే ఈ పాటికి తను నూటిగా లోపలికి వెళ్ళి ఉండేది. "తెల్ల కాగితం ముక్క ఉంటే యియ్యి"—అన్నది విసుగ్గా రజని.

"ఇదుగో" అని అందించాడు ఒక గుమాస్తా అంతాపు సైజు కాగితాన్ని—ఆమె ఎందుకలా [illegible] ప్రత్యక్షమైందో మనసులో ఊహించుకుంటూ. "ఇలా కూర్చోండి" అన్నారెవరో [illegible] ఇక కోకలేను. రజని నిర్లక్ష్యంగా [illegible] ముక్క చించి తన పేరు రాసి పంపించింది. వాడు అది కస్తా తీసుకుని [illegible]

